## :: "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం" ::

: : రచన :- కైవారం శ్రీ యోగినారేయణ తాతయ్య గారు : : 30.07.2022 : :

:: గానం :- శ్రీ బి. రఘునాథ్ బృందం, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ::

**01.** పల్లవి : వేంకటాచల రమణ - సామజ ప్రియ కరుణా ।
మకర కుండలభరణా - మారీచు మద హరణా ॥
॥ వేంకటాచల ॥

**02.** చరణం : హరచాప కరఖండా - అఖిలాండ రక్షకుండా ।
కృప చూడు నను నిండా - కోదండ దోర్దండా ॥
॥ వేంకటాచల ॥

**03.** చరణం : వాల్మీకి భక్తపోషా - వైకుంఠ పురవాసా ।
ఇనకోటి సంకాశా - ఇందిరా హృదయేశా ॥
॥ వేంకటాచల ॥

**04.** చరణం : శ్రీ రుక్మిణీ లోలా - ఆశ్రిత జనపాలా ।
నమ్మితి నిను చాలా - దయ చూడు గోపాలా ॥
॥ వేంకటాచల ॥

**05.** చరణం : దశరథ వరపుత్రా - శంకర ప్రియ మిత్రా ।
రాజీవ దళ నేత్రా - రఘువంశ కులగాత్రా ॥
॥ వేంకటాచల ॥

**06.** చరణం : పాండవ పాలకా - ప్రహ్లాద రక్షకా ।
మము కావు మారు జనకా - మహిపాలా యామరకా ॥
॥ వేంకటాచల ॥

**07.** చరణం : నాల్గు యుగములందు - నీ నామమే ముందు ।
ప్రియ భక్తులకు పొందు - దురితములకు మందు ॥
॥ వేంకటాచల ॥

**08.** చరణం : రాతి నాతిగ జేసి - రవి సుతుని పగదీర్చి ।
కైవారాధిపుడైన శ్రీ అమర నారేయణ ॥
॥ వేంకటాచల ॥